# జన న్యూస్

జనం న్యూస్
ఒక ప్రభంజనం

DIGITALLY PUBLISHED FROM ANANTAPUR | Regd.No - ESD AA 59114845

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | సోమవారం 14 అక్టోబర్ 2024 | పేజీలు : 04 | మేనేజింగ్ డైరెక్టర్ : పి.అఖిలేష్ రెడ్డి


# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

## ఆ దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు



## 5 వేల పాఠశాలలను మూసేసిన కేసీఆర్...

## సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా పాఠశాలలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూసేయించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గులో శుక్రవారం రేవంత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. "దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న. ప్రభుత్వం ఏర్పడిన రోజునే వాగ్దానం చేశాం. రాష్ట్రాన్ని విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని చెప్పాం. బీఆర్ఎస్ సర్కార్ ఐదు వేల పాఠశాలలను మూసివేసి.. అణగారిన వర్గాలకు విద్యకు దూరం చేసింది. అందుకే ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాలని అనుకున్నాం. అందుకే విద్యా శాఖలో సంపూర్ణంగా మార్పులు చేశాం. కోరుకున్న విధంగా బదిలీలు జరిపాం. ఏ చిన్న పొరపాటు లేకుండా 21 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి ఇచ్చాం. అధికారులతోనే ఇది సాధ్యపడింది. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్ ఏనాడూ విద్యాభివృద్ధికి కృషి చేయలేదు. పేదలు చదవకూడదన్నది వారి ఉద్దేశం. %ాం% నరసింహారావు 1971 లో గురుకుల విద్యా వ్యవస్థను తెచ్చారు. అందులో చదివిన ఎంతోమంది నిరుపేదలు పెద్ద పెద్ద స్థానాల్లో ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన గురుకులాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా. కనీస వసతులు కల్పించలేదు. ఈ విషయాలు నగ్న సత్యాలు. వీటిని బీఆర్ఎస్ నేతలు తప్పుబడుతున్నారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే నాకు గౌరవం.. మీరు ఎక్కడ ఉంటారో మీ ఇష్టం. కానీ మీరు కూడా పేదలకు విద్య అవసరం లేదని అనుకుంటున్నారా. బీసీ, ఎస్సీ, ఎస్టీలు.. కుల వృత్తులకే పరిమితం కావాలా. పిల్లలకు చదువు చెప్పడం, పేదలకు వైద్యం అందించడం మా విధానం. మీ విధానం, మీరు సీఎం కావడం, కొడుకు, అల్లుడిని మంత్రిని చేయడం, మరొకరిని ఎంపీని చేయడం. వాళ్లందరినీ ఓడించినా బుద్ధి మారలేదు. పేదలందరికీ నాణ్యమైన విద్యనందించేందుకే రెసిడెన్షియల్ పాఠశాలలు పెడుతున్నాం. బీఆర్ఎస్ నేతలకు వారి పార్టీ కార్యాలయాలకు భూమి ఉంటుంది కానీ, బడులు కట్టడానికి భూమి, నిధులు ఉండవు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలుంటే వారిలో కల్మషాలు పెరగవచ్చు. కనుక అందరినీ ఒకే దగ్గర చదివిస్తే సోదర భావం పెరుగుతుందని ఇలాంటి సమీకృత పాఠశాలలను కట్టాలనే ఆలోచన వచ్చింది" అని రేవంత్ పేర్కొన్నారు.

## లవ్ అగర్వాల్ ఎక్స్‌ట్రా పాత్ర




ఆంధ్రప్రదేశ్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ మరో ప్రవీణ్ ప్రకాశ్‌లా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు చుట్టూ ఢిల్లీలో ఆయన ఒక ఇనుపవలయం నిర్మించారు. ఆయనను ఎవరూ కలుసుకోకుండా కట్టడి చేస్తున్నారు. ఎవరు కలుసుకోవాలో, ఎవరు కలుసుకోకూడదో ఆయనే నిర్ణయిస్తున్నారు. దీనితో చంద్రబాబుకు తనను ఎవరు కలుసుకోవాలనుకుంటున్నారో తెలియడం లేదు. ఆఖరుకు మీడియాలో కూడా చంద్రబాబు పర్యటన వార్తలు రిలీజ్ కాకుండా ఆయనే స్క్రీన్ చేస్తున్నారు. దీనితో ఏ అర్ధరాత్రో మీడియాకు చంద్రబాబు పర్యటన వార్తలు తెలుస్తున్నాయి. మేమేం చేయము సార్. అంతా సిస్టమ్ ఐఏఎస్‌ల చేతుల్లో ఉంది. అని ఆయన మీడియా ఓఎస్డీ సుబోధ్ వాపోయారు.

## ఐఏఎస్ ల్లో అసంతృప్తి




జగన్ ప్రభుత్వంలో ఆయనకు అనుకూలంగా పనిచేసిన ఐఏఎస్ లను చంద్రబాబు పక్కన పెట్టే సరికి వారు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు.నిజానికి వారిలో అందరూ జగన్‌కు నిబంధనలు అతిక్రమించి సహాయం చేసిన వారు కాదు. కొందరు అధికార ధర్మం ప్రకారం వ్యవహరించారు. వారు గతంలో చంద్రబాబు నాయుడుకు కూడా అధికార ధర్మం ప్రకారం పనిచేశారు. అయినా తమను పక్కన పెట్టేసరికి వారు ఢిల్లీ వచ్చి పై అధికారులతో చంద్రబాబునాయుడు వ్యవహార శైలికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేస్తున్నారు. ఏమీ మీరు గతంలో ఆర్థిక శాఖలో ఉన్నప్పుడు ఏపీకి బాగా నిధులు విడుదలచేసే వారు కదా.. మిమ్మల్నికూడా పక్కన పెట్టారా అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక ఐఏఎస్ అధికారితో మాట్లాడుతూ ఆశ్చర్యపడ్డట్లుతెలిసింది.




## తెలంగాణలో పూర్వ వైభవం దిశగా...

# ఆచి..తూచి... అడుగులు!!

## పక్కాగా 'స్కెచ్' గీస్తున్న పార్టీ అధినేత!

హైదరాబాద్ : తెలంగాణలో మళ్లీ తెలుగు దేశం పార్టీనీ పట్టాలెక్కించాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వ్యూహాలు రచిస్తున్నారు. ఏపీలో అధికారంలోకి రావడంతో తెలంగాణ శ్రేణుల్లో ఎక్కడ లేని జోష్ కనబడుతుంది. తెలంగాణలో కూడా పార్టీకి మళ్లీ పూర్వపు వైభవాన్ని తీసుకురావాలని తెలంగాణ టీడీపీ శాఖ అధినేత చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెస్తుంది.అడపదడపా హైదరాబాద్ కు వస్తున్న చంద్రబాబుతో తెలంగాణ నేతలు పెద్ద సంఖ్యలో భేటీ అవుతున్నారట. బాబు హైదరాబాద్ కు వస్తుందన్న సమాచారం తెలియగానే నేతలు చేసే హడావుడి అంతా ఇంతా ఉండడం లేదట. బాబును కలవడానికి పెద్ద సంఖ్యలో నేతలు ఆయన నివాసానికి క్యూ కడుతున్నారు. దీంతో నేతల రాకతో హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసం సందడిగా మారుతుందట. ఇప్పటికే ఒక వైపు ఏపీలో చంద్రబాబు క్షణం తీరిక లేకుండా పాలనా వ్యవహారంలో తలామునకలై ఉంటున్నారు. అలాంటి చంద్రబాబు వ్యక్తిగత పని మీద హైదరాబాద్ కు వస్తే ఇక్కడకూడా నేతల హడావుడ తప్పడం లేదు. ఏపీలో టీడీపీ గెలిచాక తెలంగాణలో కూడా పార్టీనీ బలోపేతం చేయాలనే డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి బలంగా వినిపిస్తుంది. దీంతో హైదారాబాద్ కు వచ్చిన ప్రతి సారి చంద్రబాబుకు టీటీడీపీ నేతల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తుందంట. చంద్రబాబు కూడా తెలంగాణలో పార్టీనీ బలోపేతం చేయాలని ఆలోచనలో ఉన్నాడు . కానీ అదే సమయంలో ఏపీలో సీఎంగా బిజీగా ఉండడం వల్ల తెలంగాణ శాఖ వ్యవహారాలు కాస్తా ఆలస్యం అవుతున్నాయి. గత పదేళ్లుగా తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉండడం. దీంతో పాటు మెజార్టీ టీడీపీ నేతలు బీఆర్ఎస్ లోకి వెళ్లడంతో తెలంగాణ టీడీపీ పూర్తిగా బలహీనంగా మారింది. ఒకానొక దశలో అసలు ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి కూడా టీటీడీపీ చేరింది. ఎప్పుడైతే ఏపీలో అధికారంలోకి రావడం అదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి చెందడం టీటీడీపీ కాస్త ఆశలు చిగురించాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో టీటీడీపీనీ తిరిగి పునరుద్ధరించినట్టైతే పార్టీ బలంగా మారుతుందని కొందరు నేతలు చంద్రబాబు దృష్టికి తెస్తున్నారట. అంతే కాదు త్వరలో జీహెచ్ ఎంసీ ఎన్నికలు రాబోతున్నాయి. టీ టీడీపీ బలపడటానికి ఇదే సరైన సమయం అని నేతలు భావిస్తున్నారు. మరొక ఆస్తికర అంశం ఏంటంటే చంద్రబాబును టీడీపీ నేతలతో పాటు ఇతర పార్టీ నేతలు కూడా కలవడం రాజకీయంగా సంచలనంగా మారుతుంది. గతంలో టీడీపీలో పనిచేసి ప్రస్తుతం ఇతర పార్టీలో ఉన్న నేతలు కూడా చంద్రబాబును కలవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఇటీవల చంద్రబాబును పలువురు బీఆర్ఎస్ నేతలు కలిశారు. ఆ నేతలు అందరూ కూడా గతంలో చంద్రబాబుతో కలిసి పనిచేసిన వారు కావడం విశేషం. ఇప్పుడు ఈ నేతలు చంద్రబాబును కలవడంపై తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ గా చర్చ నడుస్తుంది. వారు త్వరలో తిరిగి టీడీపీ తీర్థం పుచ్చుకోబోతారని జోరుగా ప్రచారం నడుస్తుంది. ఇటీవల అలా కలిసిన నేతల్లో కొందరు చంద్రబాబు ముందు కొన్ని డిమాండ్లు పెట్టారని వినికిడి. తమకు తెలంగాణ అధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తే పార్టీనీ అన్ని రకాలుగా ముందుండి నడిపిస్తామని చంద్రబాబు ముందు ప్రతిపాదన పెట్టారట. దీంతో చంద్రబాబు కూడా ఆలోచనలో పడ్డారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత మూడు నాలుగు నెలలుగా టీడీపీ అధ్యక్షుడి ప్రకటన పెండింగ్ లో ఉంటూ వస్తుంది. దీంతో ఆశావాహులు చంద్రబాబును కలిసి తమకే ఆ అవకాశం ఇవ్వాలని వినతి పత్రాలు ఇస్తున్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి చంద్రబాబును కలిశారు. తాను త్వరలో తెలుగుదేశంలో చేరబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలో టీడీపీనీ బలోపేతం చేస్తామని కూడా ప్రకటించారు. ఐతే తీగల కృష్ణారెడ్డికి చంద్రబాబు నుంచి పెద్ద హామీ ఏదో లభించిందని పార్టీలో గుసగుసలు వినపబడుతున్నాయి. అంతే కాదు తీగల కృష్ణారెడ్డికి తెలంగాణ టీడీపీ శాఖ అధ్యక్షుడిగా చంద్రబాబు హామీ ఇచ్చారా అన్ని చర్చ కూడా పార్టీలో తెగ జరుగుతుంది. గతంలో హైదరాబాద్ నగర మేయర్ గా పనిచేసిన అనుభవం ఉన్న తీగలకు అధ్యక్షుడుగా బాధ్యతలు ఇస్తే బాగుంటుందని బాబు ఆలోచనగా తెలుస్తుంది. అంతే కాదు ఆర్థికంగా కూడా తీగల చాలా బలంగా ఉన్నాడు. పార్టీనీ నడిపించగ సమర్థుడు అనేది బాబు ఆలోచనగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో తీగల కృష్ణారెడ్డికే అధ్యక్షుడి పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పార్టీలో చర్చ జోరందుకుంది. వీరితో పాటు పలువురు ముఖ్య నేతలు కూడా చంద్రబాబును కలిశారట. అందులో సెటిలర్లు ఎక్కువగా ఉండే నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూడా చంద్రబాబును కలిసి అధ్యక్షుడి ప్రతిపాదన తెచ్చారట. కానీ చంద్రబాబు నుంచి సరైన స్పందన రాలేదట. ఐతే తెలంగాణ తెలుగుదేశం వ్యవహారాలకు సంబంధించి చంద్రబాబు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని అతి త్వరలోనే పార్టీ నేతలతో సమావేశమై పార్టీ భవిష్యత్తు ప్రణాళికపై స్పష్టత ఇస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ వ్యవహారాల్లో బిజీగా ఉండడం వల్ల కొంత సమయాన్ని కేటాయించడం లేదని త్వరలో టీటీడీపీ కూడా సమయం కేటాయిస్తామని చంద్రబాబు పార్టీ నేతలకు చెప్పారని సమాచారం. ఈలోగా పార్టీలోకి వస్తారనుకుంటున్నవారితో చర్చల ప్రక్రియ కొనసాగించాలని బాబు అనుకుంటున్నారట. చేరికలను కూడా పెద్ద ఎత్తున చేపట్టాలని బాబు అనుకుంటున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లలోపే తెలంగాణ టీడీపీనీ ఒక గాడిలోకి పెట్టాలన్నది బాబు ఆలోచనట.

ఆ తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తే దాని ప్రభావం తెలంగాణ మొత్తం ఉంటుందని. పార్టీ శ్రేణులు కూడా మరింత ఉత్సాహంగా పని చేస్తాయనేది బాబు వ్యూహమట. ఒక్కసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటితే ఇక తెలంగాణలో మరింత దూకుడుగా వెళ్లవచ్చు అనేది బాబు భావిస్తున్నారని సమాచారం. ఇలా మొత్తానికి తెలంగాణ టీడీపీ నేతలు చంద్రబాబుపై కోటి ఆశలు పెట్టుకున్నారు. చంద్రబాబు నిర్ణయం కోసం తెలంగాణ నేతలు ఎదురు చూస్తున్నారట. ఒక్క సారి బాబు నిర్ణయం తీసుకున్నాక పార్టీనీ ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళుతామని నేతలు చెబుతున్నారు. మరి చంద్రబాబు ఆ నిర్ణయం ఎప్పుడు తీసుకుంటారు..? టీటీడీపీ ఎప్పుడు యాక్టీవ్ గా మారుతుందో అనేది మాత్రం వేచి చూడాలి.

# ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమం సందర్భంగా బందోబస్తు ఏర్పాటు

# పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

## – పార్కింగ్ స్థలాలు, మీటింగ్, భోజన ఏర్పాటు ప్రాంతాల పరిశీలన

జనం న్యూస్, అక్టోబర్ 14 (పెద్దపల్లి కమిషనర్ ప్రతినిధి మంథని రఘు):– రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వరి చర్చి వారి ఆధ్వర్యంలో తేది :16,17 లలో 50 రోజుల దినముల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, ఇతర రాష్ట్రాలు ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు సుమారు ఒక లక్ష యాభై వేల మంది పైగా పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి , మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., తో కలిసి భద్రత ఏర్పాట్లు , బందోబస్తు ఏర్పాట్లు, హెవీ వెహికల్ పార్కింగ్ స్థలాలు, వివిఐపి వెహికల్ పార్కింగ్ స్థలాలు, భోజన ఏర్పాటు స్థలాలు, సభ వేదికలను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు ఒక లక్ష 50 వేల పైగా భక్తులు, ప్రజలు పలు ప్రాంతాల నుండి ప్రార్థనలకు, సభకు వచ్చే వాహనాలకు మరియు ప్రజలకు మరియు సాధారణ వాహన దారులకు ఎటువంటి ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా సజావుగా సాగేలాచూడాలని, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పూర్తిస్థాయిలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై, పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఎఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, మందమర్రి సిఐ శశి ధర్ రెడ్డి , ఆర్ఐ వామన మూర్తి, కాసిపేట్ ఎస్ఐ ప్రవీణ్ లు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లా వికలాంగుల అధ్యక్షుడిగా ఈగ నరేష్



జనం న్యూస్, అక్టోబర్ 14 (మహబూబాద్ జిల్లా గంగారం మండలం సూకల రవీందర్):– భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా గంగారాం మండలం బావురుగొండ గ్రామానికి చెందిన ఈక నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈక నరేష్ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ మహబూబాబాద్ జిల్లాలో సంఘం బలోపెతం కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు .. పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా గంగారాం మండలం బావురుగొండ గ్రామానికి చెందిన ఈక నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈక నరేష్ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్న కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ మహబూబాబాద్ జిల్లాలో సంఘం బలోపెతం కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు ..

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి : సీపీ రామగుండం

# కమీషనరేట్ లో ఆయుధ, వాహన పూజలు

జనం న్యూస్, అక్టోబర్ 14 (పెద్దపల్లి కమిషనరేట్ ప్రతినిధి మంథని రఘు):– విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని కోరుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో పోలీస్ కమీషనర్ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పూజా కార్యక్రమాలలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఎస్ఐ, ఆర్ఎస్ఐ లు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా విజయదశమి ఉత్సవాలు





జనం న్యూస్, అక్టోబర్ 14 (జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం రిపోర్టర్):– కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం దుర్గామాత పూజలు నిర్వహించి అంగరక వైభవంగా మహిషాసుర మర్ధన నిర్వహించడం జరిగింది విజయదశమి పూజలు నిరువహించి జమ్మి చెట్టు దగ్గరికి వచ్చి పూజలు నిర్వహించి జమ్మి ఆకు (బంగారం ) గా భావించి కొని దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని పెద్ద మనుషులు భక్తులు యువకులు అందరూ షమీ పూజ చేసి ఒకరు ఒకరికి దసరా శుభాకాంక్షలు చెప్పుకొని సంబరాలు చేసుకున్నారు

## దండేపల్లి గ్రామంలో ఘనంగా రావణ బ్రహ్మ వర్ధంతి.....

## ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

జనం న్యూస్, అక్టోబర్ 14 (ఎల్కతుర్తి మండల్ బండి కుమారస్వామి రిపోర్టర్):– ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో శనివారం రోజున సాయంత్రం 6 గంటలకు దండేపల్లి గ్రామంలోని గాంధీ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రావణ బ్రహ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది..... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాస్తిక్ రాకేష్ మాట్లాడుతూ రావణుడు మహిళలను గౌరవించి, మహిళలను రక్షించి, మానవతా విలువలను కాపాడినటువంటిగొప్ప చక్రవర్తిని, రావణ వద పేరుతో దసరా రోజున ఆయన చిత్రపటానికి నిప్పు అంటించడం అమానుషమని తెలియజేసినారు. నేడు భారతీయ జనతా పార్టీ, పాలనలో మణిపూర్ లో మహిళలని చిత్ర హింసలకు గురిచేసి నగ్నంగా ఊరేగించిన వారిని గాలికి వదిలిన రామ భక్తులే నేడు రావణ వద చేయడం విడ్డూరమని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి హాజరైన కట్కూరి రాజేందర్ మాట్లాడుతూ ఈ దేశంలో శూద్రుడైన చత్రపతి శివాజీ మహారాజ్ రాజుగా అంగీకరించకుండా ఆనాడు బ్రాహ్మణులు చత్రపతి శివాజీ పట్టాభిషేకాన్ని అడ్డుకున్నారు. శివాజీ కుమారుడైన శంబాజీని చంపి గుడి పడవ పండుగను చిత్రీకరించినారు.నేడు వారే చత్రపతి శివాజీ హిందూ ధర్మ రక్షకుడని వక్రీకరించి బహుజనులను మోసం చేస్తున్నారని, శూద్రుడైన శంభుకుడు విద్య కోసం తపస్సు చేస్తే రాముడు అతని తల నరకడం అధర్మం అయినందున ఆనాటి రావణాసురుడి చెల్లెలు అయినటువంటి సూర్పనఖ,తాటకి లను అన్యాయంగా హతమార్చిన రాముడిది అధర్మమని తెలియజేసినారు చరిత్రలో విజయదశమి 2285 సంవత్సరాల క్రితం పాండ్యమి రోజున అశోకుడు కళింగ యుద్ధాన్ని జయించి రెండు సంవత్సరాల తర్వాత విజయదశమి నాడు రక్తపాతానికి చలించి దమ్మ విజయాన్ని ప్రకటించి నేను నా వారసులు రాజ్య కాంక్ష కోసం, రాజ్య విస్తరణ కోసం ఎవరూ ఖడ్గము పట్టి యుద్ధం చేయరని ప్రకటించినాడు.విజయదశమి రోజున మొగలిపుత్ర ఉపగుప్తుని సమక్షంలో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు, ఈ గొప్ప చరిత్రని ప్రజలు దమ్మ విజయంగా విజయదశమి జరుపుకునే వారు. ఈ చరిత్రని కనుమరుగు చేయడానికి బ్రాహ్మణవాదులు, మహిషాసురుణ్ణి,రావణాసురుల వద కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుపుతున్నారు. నేడు విజ్ఞానవంతులైన ఎస్సీ ఎస్టీ బీసీలు, క్షుద్ర అగ్ర కులాలు సైతం బ్రాహ్మణవాదులు చేసిన అశాస్త్రీయమైన పండుగల చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకోక... బ్రాహ్మణవాద సంస్కృతిని.. తమ సంస్కృతిగా ఉత్సవాలు జరుపుకోవడం శత్రువుని పూజించడం, మిత్రువుని ద్వేషించడం లాంటిదే అవుతుందని సభను ఉద్దేశించి తెలియజేసినారు. 1956 వ సంవత్సరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఐదు లక్షల మందితో అశోక విజయదశమినాడు బౌద్ధాన్ని స్వీకరించినాడు. నేటికీ ప్రతిఏటా విజయదశమినాడు నాగపూర్ లో బీసీ ఎస్సీ ఎస్టీలు బౌద్ధాన్ని స్వీకరించే కార్యక్రమాన్ని కొనసాగించుచున్నారు.ఇకనైనా విద్యావంతులైన బీసీ ఎస్సీ ఎస్టీ విద్యావంతులారా ఇకనైనా చరిత్రను తెలుసుకొని జ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, విగ్రహ కమిటీ నాయకులు, కామెరా వెంకటరమణ, ఎలబోయిన నవీన్, స్వామినాథం గౌడ్,జూపాక శ్రీనివాస్, జన్ను మహేష్, గద్దం సంజీవ్, కుక్కముడి సురేష్,జన్ను సాయి ప్రసన్న,గద్దం రాజనర్సు,కట్కూరి సురేష్ కట్కూరి రవి, చిర్ర మల్లయ్య, ఎలా బోయిన రాజయ్య, జన్ను ఐలయ్య, జన్ను బద్రి, కామెర రాజయ్య, ఎలా బోయిన చంద్రయ్య, కట్కూరి కిషన్, తదితరులు పాల్గొన్నారు.



## విజయనగరంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి



జనం న్యూస్, అక్టోబర్ 14 (విజయనగరం టౌన్ రిపోర్టర్ గోపికృష్ణ పట్నాయక్):– విజయనగరం పట్టణంలోని ఓ హోటల్‌లో పేకాట స్థావరంపై 1వ పట్టణ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దాయిలను 1వ పట్టణ సీఐ శ్రీనివాసరావు శనివారం రాత్రి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఎస్పి సమాచారం మేరకు దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురును అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.42,860 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## విజయనగరం చరిత్ర భవిష్య తరాలకు తెలియాలి : మంత్రి

జనం న్యూస్, అక్టోబర్ 14 (విజయనగరం టౌన్ రిపోర్టర్ గోపికృష్ణ పట్నాయక్):– మన సంస్కృతి, చరిత్ర, సాంస్కృతిక వైభవాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్అన్నారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా, శ్రీ పైడితల్లి అమ్మవారి చరిత్ర, విజయనగరం గొప్పదనాన్ని వివరిస్తూ రూపొందించిన లేజర్‌షోను కోట వద్ద మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ...విజయనగరం గొప్ప చారిత్రక సంపదకు ఘనమైన చరిత్రకు నిలయమని పేర్కొన్నారు. ఈ చరిత్రను నేటి తరానికి తెలియజేయాలన్నారు.





Regd.No - ESD AA 59114845

# కొల్లాపూర్ లో దేవి దుర్గమాత మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి...

జనం న్యూస్, అక్టోబర్ 14 (కొల్లాపూర్ నియోజకవర్గం ప్రతినిధి):- కొల్లాపూర్ పట్టణంలోనీ వరిదేల శమీవృక్ష అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దేవి దుర్గమాత నవరాత్రి పూజలు నిర్వహించడం జరిగింది.దసరా పండుగ దేవి దుర్గమాత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నట్వర్ కూచిపూడి నాట్య కళామండలి వారి ఆధ్వర్యంలో బాలికల చే కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులచే అద్భుతంగా కూచిపూడి కళా నాట్య ప్రదర్శన నిర్వహించడం జరిగింది. చిన్నారులు తమ నృత్య ప్రతిభ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల నృత్య కళా నాట్య ప్రదర్శన తిలికించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చిన్నారుల నృత్య ప్రదర్శనకు మెచ్చుకొని సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.ఇంత మంచి ప్రదర్శన నిర్వహించిన నట్వర్ కళా కూచిపూడి నాట్య శిక్షణ అధ్యక్షురాలు సునీతను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అభినందించారు.శమీవృక్ష అభివృద్ధి కమిటీ వారు కూచిపూడి నృత్య మాస్టర్ సునీతను శాలువాతో సన్మానం చేసి సత్కరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈకార్యక్రమంలో ఆర్కెస్ట్రా వారు దేవి అమ్మ వారి పాటలు పాడి అందరి ప్రశాంసలు పొందారు.




# రేమద్దుల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన రంగాపురం శివారెడ్డి

జనం న్యూస్, అక్టోబర్ 14 (కొల్లాపూర్ నియోజకవర్గం ప్రతినిధి):- దసరా సందర్భంగా రేమద్దుల గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన శివారెడ్డి జువెలర్స్ అధినేత రంగాపురం శివారెడ్డి _గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలని శివారెడ్డి జ్యువెలరీస్ అధినేత, హర్షన్న యువసేన తాలూకా అధ్యక్షులు రంగాపురం శివారెడ్డి అన్నారు..పానగల్ మండలం రేమద్దుల గ్రామంలో దసరా నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని,క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..._




# ఘనంగా దసరా ఉత్సవ వేడుకలు.

## శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి పారువేట ఉత్సవం

జనం న్యూస్, అక్టోబర్ 14 (తర్లుపాడు మండలం రిపోర్టర్ పవన్ కుమార్ శర్మ):- మండల కేంద్రమైన తర్లుపాడులో ని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవంలో భాగంగా ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వా జి విజయభాస్కర రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరాఉత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పురవీధులలో ఊరేగుతూ సాయంత్రం నాలుగు గంటల సమయంలో గ్రామ శివారులో ఉన్న శ్రీ నీలకంటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పారువేట కార్యక్రమాలలో గ్రామ ప్రజలందరూ పాల్గొన్నా రు, అనంతరంజమ్మి చెట్టు వద్ద బ్రాహ్మణోత్తములతో భక్తులందరూ పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. తీర్థ, ప్రసాదాలు స్వీకరించి వేను తిరిగారు, ఈ కార్యక్రమంలో జవ్వాజి సత్యనారాయణ, జవ్వాజి వెంకటేశ్వర్లు, కశెట్టి ట్టి వెంకట జగన్, కుందూరు చిన్న కాశిరెడ్డి, భవనం పెద్ద వెంకటరెడ్డి, ఈర్ల శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, గాలి రంగారెడ్డి,గోసు ఆదినారాయణ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేరు పోగు కె ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికేటాయించాలి-వేలంగి శ్యామ్ బాబు

జనం న్యూస్, అక్టోబర్ 14 (పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర):- ఆంధ్రప్రదేశ్ మాదిగ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగు రాష్ట్రాల సమన్వయ కర్త పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించాలని రాష్ట్ర చర్మకారుల అధ్యక్షుడు వేలంగి శ్యామ్ బాబు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాదిగ ఉప కులాలును కలుపుకుంటూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేసిన వ్యక్తిఅని గత వైసిపి ప్రభుత్వం దళితులపై చేసే దాడులను ఎండగట్టిన ఒక గొప్ప ఉద్యమ కారుడని బాబు రావాలి మాదిగలకు సామాజిక న్యాయం జరగాలి అనే నినాదంతో ప్రతి మాదిగ పల్లెలో దండోరా వేయించిన నాయకుడని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి అన్ని అర్హతలు ఒక పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగకు ఉన్నయని అన్నారు. అంతేకాకుండా మాదిగలకు రాజకీయ భవిష్యత్తు ఏ పార్టీ కల్పించలేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించారని మాదిగల కృతజ్ఞత యాత్ర పేరుతో హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా వచ్చే 16వ తారీకు న రాజమహేంద్రవరంలో మాదిగల కృతజ్ఞత యాత్ర చేరుతుందని ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర మాదిగ, ఉప కులాలు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. తదుపరి కార్యచరణ విజయవాడలో భారీ ఎత్తున సభ నిర్వహణ ఉంటుందని మీడియా ముఖంగా మాట్లాడారు.



# బెల్ట్ షాపులతో బెంబేలు – ఇష్టారాజ్యంగా మద్యం వ్యాపారం..

## సిండికేట్ గా మారి అదనపు వసూళ్లు..

జనం న్యూస్, అక్టోబర్ 14 (ప్రకాశం జిల్లా ప్రతినిధి):- మార్కాపురం: పట్టణంలో మద్యం దందా జోరుగా సాగుతోంది. బార్ ఓనర్లు సిండికేట్‌గా మారి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మార్పీకి అమ్మితే గిట్టుబాటు కాదంటూ ప్రతి బ్రాండ్‌కు 100 అదనంగా వసూలు చేస్తున్నారు. దీంతో గ్రామాలకు లిక్కర్‌ను, ఆటోలు, వివిధ వాహనాల ద్వారా నేరుగా బెల్ట్‌షాపులకే తరలించి అక్కడి నుంచి వీలైనంత ఎక్కువ అమ్మకాలు సాగించేలా ప్లాన్‌చేస్తున్నారు. గ్రామాలలో బాటిల్స్‌రేటు పెంచడంతో పాటు, బెల్ట్‌షాపుల్లో ఇతర మండలాలకు చెందిన లిక్కర్‌అమ్మకుండా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మద్యం బాటిల్స్‌కు సిండికేట్‌నిర్వాహకులు బార్కోడ్ వేస్తున్నారు. బెల్ట్‌షాపు నిర్వాహకులు ఎవరైనా ఇతర మండలాల నుంచి లిక్కర్‌తీసుకొస్తే తమ ప్రైవేట్‌సైన్యంతో తనిఖీలు చేయిస్తూ ఇతర షాపుల లిక్కర్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, కేసులు పెట్టిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. బారు ఓనర్లు బెల్ట్‌షాపు నిర్వాహకుల నుంచి 40 అదనంగా వసూలు చేస్తుండగా, వారు గ్రామాల్లో మరింత పెంచి అమ్ముతున్నారు.వెంటనే సంబంధిత అధికారులు బెల్ట్ షాపులను బార్లపై చర్యలు తీసుకొని నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.




# బేస్తవారిపేట ఎస్సై ఎస్వీ.రవీంద్రారెడ్డి కి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు.

జనం న్యూస్, అక్టోబర్ 14 (ప్రకాశం జిల్లా ప్రతినిధి):- ప్రకాశం జిల్లా,బేస్తవారిపేట పట్టణంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా నేడు విజయదశమి పండుగ సందర్భంగా బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కి అమ్మవారి చిత్రపటం,అమ్మవారి ప్రసాదం,శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించిన బేస్తవారిపేట మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జక్కా కుమార్,యూనిక్ మొబైల్ అధినేత మట్టా త్రినాథ్..




# దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా దసరా పండుగ వేడుకలు




జనం న్యూస్, అక్టోబర్ 14 (గోరంట్ల మండల ఫక్రోద్దీన్):- శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గోరంట్ల మేజర్ పంచాయతీ గుమ్మయ్య గారి పల్లెలో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చెర్మెన్ దేవీ రాజ్ స్వామి మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు దసరా పండుగను పురస్కరించుకొని అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరయ్యారు దేవాలయంలో గోపుర కలశమునకు అభిషేకం మరియు అమ్మవారికి అభిషేకము కుంకుమార్చన అలంకరణ గోమాత పూజ, చిన్నారులకు కుమారి పూజ ముత్తైదువులకు పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గుమ్మయ్య గారి పల్లి చెందిన పుటక శంకర, వాణి, రఘునాథరెడ్డి, పుష్పవతి,లక్ష్మినారాయణ రెడ్డి, శివమ్మ, వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు మరియు మహిళా భక్తులు, గుమ్మయ్య గారి పల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఖండవల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో-బూరుగుపల్లి

జనం న్యూస్, అక్టోబర్ 14 (తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం):- ఖండవల్లి గ్రామంలోనూతన హిందూస్తాన్ పెట్రోల్ బంక్ (H.P) ప్రారంభోత్సవం లో నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి ముందుగా విచ్చేసిన గ్రామస్తులతో గ్రామంలో ఉండే సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. అతి త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు వ్యవస్థ సక్రమంగా ఉండేటట్లు తగు చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, గ్రామ తెలుగుదేశం నాయకులు రవి వర్మ, బొడ్డు రామాంజనేయులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW US ON : WWW.JANAMNEWS.IN
WWW.JANAMNEWS.CO

జన న్యూస్

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

జనం న్యూస్, అక్టోబర్ 14 (నారాయణఖేడ్ సంగారెడ్డి లక్ష్మణ్ నాయక్ రిపోర్టర్):–నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట్ గ్రామంలో కలుషిత భావినీరు తాగి మృతి చెందిన బాయికాడి సాయమ్మ మరియు మహేష్ మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పి మీకు అన్ని విధాల అండగా మేము ఉంటామని భరోసాని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇది ముమ్మాటికి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల జరిగిన మరణాలు అని ఈ మరణాలకు కచ్చితంగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని మృతిచెందిన వారికి ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం మరియు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఒక్కొక్కరికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇది జరగని పక్షాన మేము బాధిత కుటుంబాల కోసం ఈ ప్రభుత్వం పైన ఇంతవరకైనా పోరాడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం కలుషిత నీరు నిండిన భావిని మాజీ ఎమ్మెల్యే సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,మాజీ మాజీ మండల అధ్యక్షులు సాయి రెడ్డి,మాజీ ఎంపీటీసీ భూపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ సర్పంచ్ సంగప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, ఉప సర్పంచ్ భూమ్ రెడ్డి,నాయకులు నాగారం అంజయ్య,జావిద్, బేగారి యాదయ్య, గోపాల్ రెడ్డి, భక్ష ఆదిత్య, ఉప్పరి లక్ష్మణ్,ప్రశాంత్ సాగర్, తదితరులు ఉన్నారు.



## దసరా అలైబలై కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



జనం న్యూస్, అక్టోబర్ 14 (నారాయణఖేడ్ సంగారెడ్డి లక్ష్మణ్ నాయక్ రిపోర్టర్):– నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో దసరా పండగ సందర్భంగా నిర్వహించిన అలైబలై కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తల నడుమ ఆహ్లాదకరంగా నిర్వహించుకున్న ఈ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి నిజాంపేట తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారి మరి నిజాంపేట్ గ్రామ నాయకులు అభిమానులు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.